పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి



కర్తనపర్తిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీ తలారి రంగయ్య



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మెట్టు గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప



కూడేరులో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ నారాయణ రెడ్డి, ఏడీఎంహెచ్‌ఓ అనుపమ జేమ్స్

- ఎంపీ తలారి రంగయ్య

కంబదూరు: పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ తలారి రంగయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం కర్తనపర్తిలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. మండల వ్యాప్తంగా 4,499 చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు ఆసియా, ప్రవీణ్‌కుమార్, ప్రసన్నకుమార్ తెలిపారు.

పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

రాయదుర్గంటౌన్: పోలియో రహిత సమాజ నిర్మాణానికి, చిన్నారుల ఉజ్వల భవిష్యత్‌కు పోలియో చుక్కలు వేయించాలని రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి, 14వ వార్డులోని పోలియో కేంద్రాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో కలిసి ఆయన పోలియో చుక్కలు వేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవరెడ్డి, పొరాళ్ల శివకుమార్, దివాకర్ పాల్గొన్నారు. పట్టణంలోని డాక్టర్ రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్‌లో చిన్నారులకు మున్సిపల్ కమిషనర్ కిశోర్ పోలియో చుక్కలు వేశారు.

కూడేరు: మండలంలో మండల వ్యాప్తంగా 4,732 మంది చిన్నారులకు పోలిచుక్కలు వేశారు. అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అనుపమ జేమ్స్, ఎంపీపీ నారాయణ రెడ్డి , వైద్యాధికారి లక్ష్మీనారాయణ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి , సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సూపర్ వైజర్ రవీంద్ర పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: ఆవులదట్ల పీహెచ్‌సీల పరిధిలో 5,300 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, మొత్తం 95 శాతం పూర్తి చేసినట్లు వైద్యులు డా.రాజేంద్ర ప్రసాద్ , మాధవ్ మోహన్ కుమార్ తెలిపారు. 74 ఉడేగోళంలో స్టేట్ నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎఫ్‌పీసీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం 96 శాతం పూర్తయ్యింది. బొమ్మనహాళ్ పీహెచ్‌సీ పరిధిలో 3,586 మందికి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. శ్రీధరఘట్ట పీహెచ్‌సీ పరిధిలో 2,869 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. వైద్యాధికారులు గీతా భార్గవి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి , ఎంసీహెచ్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విడపనకల్: విడపనకల్లు మండలంలోని పాల్తూరు, గడేకల్లు, పోలికి, ఉండబండ, కరకముక్కల, హావలిగి తదితర గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. ఎంపీపీ కరణం పుష్పావతి వైఎస్సార్‌సీపీ నేత దండిన శివానంద, కరణం భీమిరెడ్డి, ఎంపీహెచ్‌ఓ తిరుపాల్ నాయక్, ఏఎన్‌ఎం శ్రావణి, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో 7,519 మంది చిన్నారులకు శనివారం పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారిణి అనూష తెలిపారు.

బ్రహ్మసముద్రం: మండలంలో జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచు గోవిందప్ప ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యాధికారులు రాజేష్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యసిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని పీహెచ్‌సీ పరిధిలో 27 పోలింగ్ కేంద్రాలు, మొబైల్ టీంల ద్వారా మొత్తం 4,239 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కొనకొండ్లలో సర్పంచు నంచర్ల ఇందిరమ్మ, మండల కేంద్రంలో సర్పంచు మోనాలిసా కార్యక్రమాలను ప్రారంభించారు. వైద్యాధికారి సర్దార్‌వలి, ఎంపీహెచ్‌ఈఓ గురుప్రసాద్ ప్రారంభించారు.

కళ్యాణదుర్గం రూరల్: నిండు జీవితానికి రెండు చుక్కలని ఆర్డీఓ డాక్టర్ రాణీసుస్మిత తెలియజేశారు. పట్టణంలో ఆర్డీఓ రాణీ సుస్మిత చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కణేకల్లు: మండల వ్యాప్తంగా 7,302 మందికి పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్లు విజయకుమార్‌నాయక్, చంద్రమనోహర్ తెలిపారు. సర్పంచు నిర్మల, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు రాకెట్ల, కొకుంట్ల పీహెచ్‌సీల్లో వంద శాతం విజయవంతం అయ్యింది. కార్యక్రమాన్ని రాకెట్ల పీహెచ్‌సీలో ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు పావని, వెంకటేష్‌నాయక్, అనికేత్ హెల్త్ ఎడ్యుకేటర్లు రమణ, ఎస్ఎండీ షఫీ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా 5,609 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు పీహెచ్‌సీ వైద్యులు రమేష్ తెలిపారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఫ్యామిలీ ఫిజీషియన్ సుజాత, గణాంక అధికారి మహమ్మద్ రఫి పూలకుంట, 75 వీరాపురం, గుమ్మఘట్ట పల్స్‌పోలియో కేంద్రాలను పరిశీలించారు. వైద్యులు సందేశ్‌కుమార్, బాలాజీనాయక్, సీహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు,ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

శెట్టూరు: శెట్టూరు మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ మంజునాథ, ఎంపీపీ లక్ష్మీదేవి, డాక్టర్ వేణు కార్తికేయ ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, నాయకులు రామకృష్ణ, హరినాథ రెడ్డి, సీహెచ్‌ఓ శోలత, పీహెచ్‌న్ సరోజమ్మ, ఏఎన్ఎం భారతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలో మొత్తం 36 కేంద్రాల ద్వారా 4,648 మంది చిన్నాలకు పోలియో చుక్కలు వేసి, 97.5 శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారి కార్తీక్‌రెడ్డి తెలిపారు. బెళుగుప్పలో ఎంపీడీఓ సుబ్బరాజు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగోటి చెరువు వద్ద సంచార జాతుల పిల్లలు 32 మందికి మొబైల్ టీం సభ్యులు వెళ్లి పోలియో చుక్కలు వేశారు.



పోలియో చుక్కలు వేస్తున్న ఆర్డీఓ రాణీసుస్మిత



గుమ్మఘట్టలో పల్స్‌పోలియో కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే శంకరనారాయణ

- ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే శంకరనారాయణ

కంబదూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని, రాబోవు ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించి, జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని ఎంపీ తలారి రంగయ్య, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే శంకరనారాయణ అన్నారు. మండలంలోని కర్తనపర్తి, కొత్తూరు, డీ.చెన్నేపల్లి, రాళ్లఅనంతపురం, రాళ్లపల్లి, మేళ్లకుంట, కొత్త ఐపార్సుపల్లి, పాత ఐపార్సుపల్లి, గొల్లపల్లి, చెర్లోపల్లి, గూళ్యంలో ఆదివారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు.

అభివృద్ధి, సంక్షేమం పరుగులు : మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమం పరుగులుతీస్తోందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, వైస్ ఎంపీపీ బీమేష్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, నాయకులు గోళ్ల సూరి, బిక్కి హరి, దొణస్వామి ,చందన శివాజీ,ఐ.సుధీర్, డాక్టర్ బొమ్మయ్య, అమర్, సర్పంచ్‌లు శివ, మంగమ్మ, మాజీ సర్పంచ్ ఆదెప్ప, ఉప సర్పంచ్ శ్యామంత్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్షావలి, నూతిమడుగు రాము, రాఘవేంద్ర, పాతలింగ, ఓబన్న, ఎంపీటీసీలు, భాస్కర్, మల్లేష్, మారెన్న పాల్గొన్నారు.

కుందుర్పి: రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి, వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ నాయకులు కోరారు. ఆదివారం మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి తదితరులు ఎనుములదొడ్డి,తెనగల్లు పంచాయతీల్లో ప్రచారం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఈ రాము, సింగిల్ విండో అధ్యక్షులు వన్నూర్‌రెడ్డి, సర్పంచులు విజయ్, రామూర్తి, బొమ్మయ్య, నాయకులు మందలపల్లి భీమప్ప, స్టుడియో కిష్ట, బొమ్మలింగ, తిప్పేస్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రాజగోపాల్, ఖాసీం, నరసింహులు, శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, శ్రీరాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి



పాల్తూరులో భారీ ర్యాలీగా ఇంటింటి ప్రచారానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమమే ప్రామాణికంగా వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో ఇంటింటికీ విశ్వన్న ఎన్నికల ప్రచారం జరిగింది. అనంతరం గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం, కొల్లాపురమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటా ప్రచారాన్ని మాజీ ఎమ్మెల్యే విశ్వ, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లిన సమయంలో ప్రజలు విశ్వేశ్వరరెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ, తమ మద్దతు జగనన్న ప్రభుత్వానికే అంటూ సంతోషంగా చెప్పారు. అనంతరం ప్రచార రథం ఎక్కి పాల్తూరు ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వేళ టీడీపీ–జనసేన నాయకుల ప్రలోభాలకు ఎవ్వరు లొంగి మోసపోవద్దు అని సూచించారు. చిన్న పొరపాటు చేసిన ఐదేళ్లు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనమంతు, పార్టీ మండల అధ్యక్షులు బసన్న, జేసీఎస్ కన్వీనర్ హావళిగి భరత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, వీరశైవలింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు దండిన శివానంద, పాల్తూరు సర్పంచ్ బాల్యారాణి, ఎస్‌సీ సెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న, పాల్తూరు నాయకులు డిష్ వెంకటేష్,షణ్ముఖగౌడ్, రాజశేఖర్, దాసరి వెంకటేష్, గిరిబాబు, శివగౌడ్, కురుబ రమేష్, గాజుల చిన్నవెంకటేష్, నల్లసుంకన్న, విడపనకల్లు పీఏసీఎస్ చైర్మెన్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రేపు కాలువపల్లిలో విజయ సంకల్పయాత్ర

బెళుగుప్ప: మండలంలోని కాలువపల్లిలో వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డి నేతృత్వంలో మంగళవారం విజయ సంకల్పయాత్ర జరగనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, జడ్పీటీసీ సభ్యురాలు మమత తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ విజయ సంకల్పయాత్ర కార్లు, ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీగా మధ్యాహ్నం 2 గంటలకు బెళుగుప్ప ఎర్రితాత ఆలయం నుంచి ప్రారంభమవుతుందన్నారు. అనంతరం తగ్గుపర్తి, రామసాగరం క్రాస్, అంకంపల్లి, దుద్దేకుంట, కోనంపల్లి మీదుగా కాలువపల్లి వరకు ర్యాలీ సాగుతుందన్నారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పార్టీ రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట

- నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



30వ వార్డులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని నియోజకవర్గ సమన్వకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ప్రతి అడుగులో పేదలకు మంచి చేస్తున్న సంక్షేమసారథి జగనన్నను సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 30,31 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వార్డు కౌన్సిలర్లు గోరంట్ల ఉష, తాడూరు భాగ్య, పట్టణ కన్వీనర్ అరవా శివప్పలతో కలిసి 'ఇంటింటికి వైఎస్సార్‌సీపీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. గడిచిన ఐదేళ్లలో రూ.2.55 లక్షల కోట్ల విలువైన సంక్షేమ పథకాలను నేరుగా అక్కాచెల్లెమ్మల ఖాతాలకు జమ చేయడం జగనన్న మార్క్ పాలనకు నిదర్శనమన్నారు. గతంలో చంద్రబాబు ఇలాంటి సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదో ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు.


కాలగర్భంలో టీడీపీ కలిసిపోవడం ఖాయం..

విశ్వసనీయత, వంచనకు మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో టీడీపీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనపై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, హంపారెడ్డి, కౌన్సిలర్లు శ్రీలక్ష్మీ, శారదదేవి, గౌని లావణ్య, శ్రీనివాస రెడ్డి, పైతోట సంజీవప్ప, ఫకృద్దీన్, శ్రీలక్ష్మీ, దేవరాజు, బినాపురం మంజునాథ, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు గోరంట్ల సత్యనారాయణ, తాడురు కృష్ణమూర్తి, బషీర్ అహ్మద్, గౌనిశ్రీరామిరెడ్డి, భీమనపల్లి, దివాకర్, నిజాముద్దీన్, గంగాధర్ యాదవ్, నిజాముద్దీన్, మాజీ కౌన్సిలర్ రఘురాం, పైతోట రఘు, కొలిమినంద్, తదితరులు పాల్గొన్నారు.

9న రాతిదూలం లాగుడు పోటీలు

కూడేరు: కూడేరు మండలం మరుట్ల–3 కాలనీలో ఈ నెల 9న చితంబర స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆదివారం తెలిపారు. మొదటి బహుమతి రూ.30 వేలు నగదు, 2వ బహుమతి రూ.20 వేలు, 3వ బహుమతి రూ.10 వేలు , 4వ బహుమతి రూ.5 వేలు ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 9989376027 , 9652209505, 9390139909లలో సంప్రదించాలన్నారు.

20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: కణేకల్లు మండలం కొత్తపల్లిలో టీడీపీకి షాక్ తగిలింది. తటస్తులతో పాటు టీడీపీకి చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన అశోక్, తిప్పేస్వామి, నాగిరెడ్డి, సింహాద్రి, శంకరప్ప, కొల్లపురి, శేఖర్, తిప్పేస్వామి, శివన్న, పెద్దన్నరెడ్డి, ఎర్రిస్వామి, మల్లికార్జున, బోయ నాగరాజు తో పాటు వారి అనుచరులకు సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పార్టీ కండువాలు వేసి, ఆహ్వానించారు. కార్యక్రమంలో కొత్తపల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు రామమోహన్‌రెడ్డి, పెద్దరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

జరుట్లరాంపురం చేరిన పాదయాత్ర



జరుట్లరాంపురానికి చేరుకున్న పాదయాత్ర

వజ్రకరూరు: వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారం చేపట్టాలని కోరుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమాన సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పెన్న హోబిలం నుంచి చేపట్టిన పాదయాత్ర శనివారం రాత్రి వజ్రకరూరు మండలం జరుట్లరాంపురానికి చేరుకుంది. ఆదివారం జరుట్లరాంపురం గ్రామం నుంచి జరుట్లరాంపురం కొట్టాల, వెంకటాంపల్లి, వెంకటాంపల్లి చిన్నతండా, వెంకటాంపల్లిపెద్దతండా, పందికుంట, పందికుంటతండా తదితర గ్రామాల మీదుగా తట్రకల్లు గ్రామానికి చే రుకుంది. కార్యక్రమంలో సర్పంచు కమలమ్మ, ప్రధాన కార్యదర్శి రంగనాథ్ యాదవ్, ఎస్టీసెల్ నాయకులు గోవిందునాయక్, తిరుమలే ష్ నాయక్, దాసునాయక్, కిసాన్‌సెల్ నాయకుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ప్రచారం

కూడేరు: మండల కేంద్రంలోజేసీఎస్ మండల కన్వీనర్ ఆసీఫ్, కూడేరు మండల కో ఆప్షన్ సభ్యుడు సర్ధార్ వలి, ఇతర నేతలు వైఎస్సార్‌సీపీ విజయం కోసం ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఉరవకొండ టౌన్ కో ఆప్షన్ సభ్యుడు సలీం, టౌన్ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, వక్స్ బోర్డు డైరెక్టర్ మీరం బాషా, దర్గా అధ్యక్షుడు హోతూరు బాషా, కూడేరు ముస్లీం నేత సాధిక్, జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త క్రిష్టప్ప, పార్టీ నేతలు మెకానిక్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం



కప్పును అందిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

కణేకల్లు: క్రీడలతోనే మానసికోల్లాసం సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కె.కొత్తపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. పెనకలపాడు వర్సెస్ కె.కొత్తపల్లి మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న కొత్తపల్లి జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 82 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా, పెనకలపాడు జట్టు 11 ఓవర్లలో 83 పరుగులు చేసి విజయం సాధించింది. విన్నర్స్ జట్టుకు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి కప్పుతోపాటు రూ.30 వేల నగదు బహుమతి అందించారు. రన్నర్స్ జట్టుకు కప్పు, రూ.15 వేలు నగదు బహుమతి అందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, శివయ్య, మారెంపల్లి నాగరాజు, జయరామిరెడ్డి, గోవిందరాజులు, హంపీ, దిలావర్ బాషా పాల్గొన్నారు.

నేడు ఎంపీ కుందుర్పి పర్యటన

కుందుర్పి: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో ఎంపీ తలారి రంగయ్య పర్యటించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి తదితరులు తెలిపారు. అప్పిలేపల్లి, జంబుగుంపల, కుందుర్పి, నిజవల్లి తదితర పంచాయతీల్లో పర్యటిస్తారన్నారు.

ఉన్నత విద్యతోనే ఉత్తమ జీవితం



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మౌలానాలు

రాయదుర్గంటౌన్: విద్యతోనే ఉత్తమ జీవితం సాధ్యమని మౌలానాలు ఉబేదుర్ రెహమాన్ (మహారాష్ట్ర), అబ్దుల్ సలామ్ (విశాఖపట్నం) అబ్దుల్ అజీమ్ (తమిళనాడు) పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని మహమ్మదీయ అరబిక్ కళాశాల 98వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాలలో ఆలిం మౌల్వీ కోర్సు పూర్తి చేసుకున్న 23 మంది విద్యార్థులకు, హఫీజే ఖురాన్ పూర్తి చేసుకున్న ఏడుగురు విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మౌలానాలు మాట్లాడుతూ ఇస్లాం యొక్క జ్ఞానం, ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కళాశాల విద్యార్థులు, మౌలానలచే రచించబడిన అర్ రష్ద్, అల్ సల్‌సబీల్, నవాషితే కలాం, రహమతే ఇలాహి పుస్తకాలను అథితులతో ఆవిష్కరించారు. మదరసా మహమ్మదీయ అరబిక్ కళాశాల ప్రెసిడెంట్ నూరుల్లా ఖార్ ఐరాని, కార్యదర్శి అమీర్ హమ్జా, ప్రిన్సిపాల్ అష్రఫ్ ఫైజీ పాల్గొన్నారు.

కేఎస్ ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని వినాయక సర్కిల్‌లో కేఎస్ ఆర్టీసీ బస్సు ఢీకొని రామకృష్ణ అనే వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలోని 5వ వార్డు కుమ్మరివీధిలో నివాసం ఉంటున్న భవన నిర్మాణ కార్మికుడు రామకృష్ణ సర్కిల్ నుంచి ఇంటికెళ్తుండగా, ప్రమాదం జరిగింది. అతన్ని అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రూ. 2.30 కోట్లతో పెన్నహోబిల రథం నిర్మాణం



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ ఈఓ, అర్చకులు

ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిల లక్ష్మీనృసింహస్వామి నూతన రథం రూ.2.30 కోట్లతో నిర్మిస్తున్నారు. ఆలయ ఆవరణలో రథం నిర్మాణానికి సంబంధించి పోస్టర్లు, కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. ఈఓ విజయ్‌కుమార్, ప్రధాన అర్చకులు ద్వారకా నాథచార్యులు మాట్లాడుతూ ఈనెల 7న ప్రత్యేక పూజ అనంతరం రథ నిర్మాణాన్ని ప్రారంభిస్తామన్నారు. దేవదాయశాఖ నుంచి రూ. 1.15 కోట్లు, భక్తుల నుంచి రూ.1.15 కోట్లు విరాళాల ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు.

గంగమ్మ ఆలయంలో పూజలు

ఉరవకొండ: స్థానిక చెరువుకట్ట వద్ద వెలసిన గంగమ్మ ఆలయంలో మాఘమాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఉదయం అమ్మవారికి పట్టు వస్త్రాలతో అలంకరించి, అభిషేకం, మహామంగళహారతి, కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

31లోపు రెన్యూవల్ చేసుకోండి

కంబదూరు: స్థానిక ప్రాథమిక సహకార సంఘంలో స్వల్ప కాల, దీర్ఘకాలిక పంట రుణాలు, కమర్షియల్ క్రాప్‌లోన్లు తీసుకున్న రైతులు ఈనెల 31లోపు రెన్యూవల్ చేసుకోవాలని సంఘం అధ్యక్షురాలు వరలక్ష్మీ, కార్యదర్శి ముత్యాలప్పలు ఆదివారం తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

రాయదుర్గం: పట్టణంలోని చంద్రబాబు కాలనీలో రాంపురం రమేష్ అనే వ్యక్తి కర్ణాటక మద్యం విక్రయిస్తూ ఆదివారం పట్టుబడినట్లు అర్బన్ సీఐ ఎం.శ్రీనివాసులు తెలిపారు. అతని నుంచి 90 ఎంఎల్ హైవార్డ్స్ చీర్స్ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఇదిలా ఉండగా రాంపురం రమేష్‌కు పట్టణ వ్యాప్తంగా కర్ణాటక అక్రమ మద్యం సరఫరాలో ఆరితేరిన ఓ టీడీపీ నాయకుడు మద్యం సరఫరా చేసి ఉంటాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. గతంలోనూ ఈయన మద్యం విక్రయిస్తూ నేరుగా పట్టుబడి శిక్ష అనుభవించినట్లు గుర్తు చేశారు.

శెట్టూరు: మండలం కేంద్రం మీదుగా అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని ఎస్ఐ రాంభూపాల్ స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ప్రధాన చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండా ద్విచక్ర వాహనంపై 96 టెట్రా ఫాకెట్లు, 18 ఓల్డ్ అడ్మిరర్ పాకెట్లు, 18 ఓల్డ్ టవెరన్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యం తరలిస్తున్న వ్యక్తి చెర్లోపల్లికి చెందిన హనుమంతరాయుడు పరారైనట్లు తెలిపారు.

మహిళపై దాడి

బ్రహ్మసముద్రం: మండలంలోని బుడిమేపల్లిలో కుటుంబ కలహాలతో సునందమ్మ అనే మహిళపై పవన్‌కళ్యాణ్ అనే యువకుడు దాడి చేసినట్లు ఎస్ఐ పరశురాముడు ఆదివారం తెలిపారు. తల్లిపై దాడి చేస్తుండగా అడ్డుకోబోయిన నవీన్‌కు కూడా గాయాలయ్యాయి. వీరిని కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కణేకల్లు: కణేకల్లు మోడల్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరంలో 6 వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆదినారాయణ తెలిపారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

బెంగళూరుకు వెళ్లి పింఛన్ అందజేత

వజ్రకరూరు:గూళ్యపాళ్యం గ్రామానికి చెందిన వలంటీర్ కొమ్మె మురళి బెంగళూరుకు వెళ్లి పింఛన్ దారుడు పాటిల్ శంకర్‌గౌడ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం పింఛన్ అందించాడు. పాటిల్ శంకర్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో పింఛన్ పొందాలంటే ఇబ్బందులు పడాల్సి వచ్చేదన్నారు.

ఆస్పత్రికెళ్లి పింఛన్ అందజేత

కంబదూరు: మండలంలోని గుద్దెళ్లకు చెందిన శ్రీనివాసులు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, వలంటీర్ రఘు ఆదివారం అక్కడికెళ్లి పింఛన్ అందజేశాడు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతి

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు కంభం సంజీవరెడ్డి (64) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి నాయకులు ప్రకాష్ రెడ్డి, హనుమంతరెడ్డి, ముదిగల్లు సత్యనారాయణ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.